# శ్రీ భద్రాచల రామదాసు కీర్తనలు

## రాగము - యమునాకల్యాణి - ఆదితాళము

గరుడగమన రారా నను నీ
కరుణ నేలుకోరా
పరమపురుష యే వెఱుపులేల నీ
మఱుగు జొచ్చితిని అఱమఱిసేయకు ॥గరుడ॥

పిలువగానె రమ్మీ యభయము
తలపఁగానె యిమ్మీ
కలిమి బలిమి నా కిలలో నీవని
పలవరించితిని నలువను గన్నయ ॥గరుడ॥

పాలకడలిశయనా దశరథ
బాల జలజనయనా
పాల ముంచినను నీటముంచిన నీ
పాలబడితి నిఁక జాలముసేయక ॥గరుడ॥

ఏల రావు స్వామీ నను నిపు
డేలుకోవదేమీ
యేలువాడ వని చాల నమ్మితి నిం
కేల రావు కరుణాలవాల హరి ॥గరుడ॥

ఇంత పంతమేలా భద్రగి॥
రీశ వర కృపాల
చింతలణచి శ్రీరామదాసుని
అంతరంగపతివై రక్షింపుము ॥గరుడ॥